
ప్రజాశక్తి
శుక్రవారం 19 జులై 2024 5
శ్రీ సత్యసాయి



ఎస్‌కెయు, జెఎన్‌టియులకు ఇన్‌ఛార్జి విసిల నియామకం


సుదర్శన రావు


అనిత

ప్రజాశక్తి-అనంతపురం

ఎస్‌కెయు, ఎన్‌టియులకు ఇన్‌ఛార్జి ఉపకులపతులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జెఎన్‌టియు ఉపకులపతిగా ప్రొఫెసర్ సుదర్శన్ రావును నియమించారు. జెఎన్‌టియు సివిల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ సుదర్శన్ రావు జెఎన్‌టియు రెక్టార్‌గా ఇన్‌ఛార్జి విసిగా, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా పలు హోదాల్లో పనిచేశారు. ఇక ఎస్‌కెయు విసిగా ఎంటివి ప్రొఫెసర్ అనితను నియమించారు. ఈమెకు గతంలో ఎస్‌కెయులో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్‌గా పని చేసిన సుదీర్ఘ అనుభవం ఉంది.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కలెక్టర్ టిఎస్.చేతన్

జిల్లాలో గంజాయి, అక్రమ మద్యం సరఫరాపై సంబంధిత అధికారులు ఉక్కు పాదం మోపి, వాటిని పూర్తి స్థాయిలో నియంత్రించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నాడు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి ప్రొహిబిషన్, ఎక్సైజ్, సెబ్ అధికారులతో కలిసి సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, ఎక్సైజ్ ధికారి సహదేవయ్య, విద్యుత్ శాఖ అధికారి మోహన్, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని సరిహద్దు చెకిపోస్టుల్లో కట్టుదిట్టమైన నిఘాను పెంచాలన్నారు. గంజాయి, నాటుసారా, అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. మద్యం ఉత్పత్తి, డిపోలలో నిలువ, రవాణా కేటాయింపులు, బార్లు తదితరుల అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ సరఫరాపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు భూపతి, గంగాధర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలి

మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలు చేయాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం నాడు పట్టణంలోని ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. కోడి గుడ్డు సైజును చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుడ్డు, చిక్కి, రాగిజావ సక్రమంగా విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులను పద్యావతమ్మను ఆదేశించారు. గ్యాస్ పొయ్యిపైనే భోజనం వండాలని సూచించారు. తరచూ విద్యాశాఖ అధికారులు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు అందించే కిట్స్ పంపిణీ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలను నియంత్రిద్దాం

ఎస్పీ వి.రత్న - ధర్మవరం పోలీసు స్టేషన్ తనిఖీ


వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.రత్న ఆదేశించారు. గురువారం ఆమె వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ కౌంటర్, లాకప్ గది, పట్టుబడిన ద్విచక్రవాహనాలను పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ చేయడంలో సమస్యలు, సవాళ్ల గురించి స్థానిక పోలీసు అధికారులతో తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆలాంటి నేరాలు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట సిఐ సుబ్రమణ్యం ఉన్నారు.

రైతులకు పెట్టుబడిసాయం మంజూరు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-లేపాక్షి


సచివాలయంలో వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

రైతులకు పంట పెట్టుబడి సాయం రూ. 20 వేలు, 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరుతూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కంచిసముద్రం, లేపాక్షి, కల్లూరు సచివాలయాల్లో వినతి పత్రాలు సమర్పించారు. వారు మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీలో సకాలంలో వర్షాలు కురవక రైతులు సాగు చేసిన వేరుశనగ, కంది, మిరప, పత్తి, మొక్కజొన్న, తదితర పంటలు చేతికందక పెట్టుబడులు కూడా దక్కకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. 2023 ఖరీఫ్‌లో 28, రబీలో 14 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినా నివారణ ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదని, తక్షణం ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని కోరారు. 2023 ఖరీఫ్, రబీలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు పంటబీమా, కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రుణాలు, పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనులు కల్పించి రోజుకు రూ. 600 కూలి ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు పెట్టేందుకు తెచ్చిన జీవో 22ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నరసింహులు, కృష్ణమూర్తి, ప్రేమక్క పాల్గొన్నారు.

రహదారిని పునరుద్ధరించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

పెనుకొండ : పట్టణంలోని కోనాపురం వెళ్లే పాత రహదారిని పునరుద్ధరించాలని గురువారం ఆ ప్రాంత ప్రజలు సబ్ కలెక్టర్ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మడకశిర రోడ్డు నుంచి కోనాపురం, కొండాపురం వెళ్లే రహదారి స్థలం తమదని కొందరు ప్రయివేటు వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారన్నారు. కొన్నేళ్లగా ఆ దారి గుండానే రాకపోకలు సాగించేవారమన్నారు. గతంలో ప్రభుత్వం తారురోడ్డు సైతం వేసిందన్నారు. ఆ స్థలం పక్కనే కోనాపురం వెళ్లేందుకు దారి సైతం వేశారన్నారు. దీంతో కొందరు రోడ్డు ఇదే అని భావించి స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లను నిర్మించుకున్నారన్నారు. ఆ స్థలం ప్రయివేట్ వ్యక్తులదని అమ్మకానికి పెట్టారని వారు వాపోయారు. గతంలో ఉన్న విధంగానే కోనా పురం వెళ్లేందుకు దారి చూపాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ విచారణ చేసి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దన్న, ముకురం, నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి వేడుకలు

రొద్దం : మండల వ్యాప్తంగా గురువారం తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుర్లపల్లి గ్రామ శివారులో వెలసిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద జాతర నిర్వహించారు. సాయంత్రం 4 గంటల సమయంలో కుర్లపల్లి రైతులు ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేస్తూ ట్రాక్టర్లతో విన్యాసాలు చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులు విన్యాసాలు చేసి చూపరుల ను అలరించారు. కనుమరు గ్రామంలో ఆంజనేయస్వామికి జ్యోతులు భక్తిశ్రద్ధలతో జ్యోతులు సమర్పించారు. ఎల్‌జిబి నగర్ వద్ద వెలసిన బైలాంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు ఎమ్మెల్యే రాక

అమరాపురం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహిస్తున్న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు హాజరవుతారని టిడిపి మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి స్థానిక పార్టీ కార్యాలయం నుంచి మండల పరిషత్ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్లి, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని గణేష్ కోరారు.

కమీషన్ ఇచ్చుకో.. చెక్కులు పుచ్చుకో..!



- ‘పురం’ మున్సిపాల్టీ అకౌంట్స్‌లో అవినీతి
- కలెక్టర్ ఆదేశించినా కళ్లు తెరవని మున్సిపల్ శాఖ
- ఏసీబీకి ఫిర్యాదు చేసిన చైర్‌పర్సన్



ప్రజాశక్తి-హిందూపురం

ఒకటి కాదు.... రెండు కాదు.... ఏకంగా కోట్లాది రూపాయల అవినీతి హిందూపురం పురపాలక సంఘంలోని అకౌంట్స్ విభాగంలో జరిగింది. చేసిన అభివద్ధి పనులకు చెక్కులు ఇవ్వరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా, ఆ నిబంధనలకు తిలోదకాలు పలికారు. అకౌంట్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అకౌంటెంట్, గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కలిసి కమీషన్ ఇచ్చిన వారందరికీ చెక్కులను ఇచ్చారు. ఈ అవినీతిని గతంలోనే ప్రజాశక్తి వెలుగులోకి తీసుకొచ్చింది. స్పందించిన అప్పటి కలెక్టర్ అరుణ్ బాబు గత సంవత్సరం డిసెంబర్ 26న దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని మున్సిపల్ శాఖ రీజినల్ డైరెక్టర్‌కు ఆదేసిస్తూ లేఖ రాశారు. అయినప్పటికీ ఇంతవరకు మున్సిపల్ ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేపట్టలేదు. ఇందులో మున్సిపల్ రీజనల్ డైరెక్టర్‌కు సైతం వాటలు ఉన్నందునే విచారణను తొక్కిపెడుతున్నారనే విమర్శలున్నాయి. తాజాగా హిందూపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అకౌంట్స్ విభాగంలో జరిగిన అవినీతి బాగోతంపై సమగ్ర విచారణ చేపట్టాలని అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)తో పాటు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌కు అన్ని ఆధారాలతో లేఖ రాశారు. ప్రస్తుతం ఆ లేఖ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తుండడంతో అకౌంట్స్ విభాగంలో జరిగిన అవినీతి పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారింది.

శ్రీ సత్య సాయి జిల్లాలో సెలక్షన్ గ్రేడ్ కలిగిన మున్సిపాల్టీగా హిందూపురం పురపాలక సంఘం ఉంది. పురపాలక సంఘానికి కోట్లల్లో ఆదాయం ఉంది. దీంతో పాటు పురపాలక సంఘ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక నిధులు వందల కోట్లు వస్తున్నాయి. ఆ నిధులను ఖర్చు చేయడానికి ప్రభుత్వం అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తోంది. ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా మున్సిపల్ నిధులను ఖర్చు చేయాల్సిన అధికార యంత్రాంగం నిబంధనలకు తిలోదకాలు పలికి కమీషన్ ఇచ్చిన వారందరికీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కుల పంపిణీలో గతంలో ఇక్కడ పని చేసిన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, అకౌంట్స్ విభాగం అధికారి మనోహర్ కలిసి అభివద్ధి పనులు చేసిన గుత్తేదారుల నుంచి భారీ ఎత్తున కమీషన్ తీసుకుని చెక్కులు ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇది చాలదన్నట్లు ఇద్దరూ కలిసి బోగస్ బిల్లులు సిద్ధం చేసి, ఆ బిల్లులకు సంబంధించి గుత్తేదారుల పేరిట చెక్కులను ఇచ్చి, వారి ఖాతాలో డబ్బులు జమ అయిన వెంటనే కమిషనర్, అకౌంటెంట్ కలిసి పంచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ వెంటేశ్వర రావు, ప్రమోద్ కుమార్, ఇంజినీరింగ్ విభాంగలో పని చేస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ నాగేంద్ర, అకౌంటెంట్ మనోహర్ కలిసి పురపాలక సంఘంలోని సాధరణ నిధులను దారి మళ్లించి రూ.10కోట్లు వరకు స్వాహా చేసినట్లు వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీకి చెందిన నాయకులు గత సంవత్సరం డిసెంబర్ నెలలో కలెక్టర్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదే ఇంజిర్ మురుగు కాలువలు, కంపోస్టు యార్డు శుభ్రంకు ఇటాచి ఏర్పాటు చేసినట్లు రికార్డులను తయారు చేశారు. ఈ పనులను ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించి, తూతూ మంత్రంగా పనుల చేసి, నిధులను కొల్లగొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపాల్టీలో ఆర్థిక నేరస్థులపై సమగ్ర విచారణ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదు లేఖలు

హిందూపురం మున్సిపాల్టీలో చోటు చేసుకున్న అవినీతిపై ప్రస్తుత మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ ఎసిబి, మున్సిపల్ డిఎంఎకు ఫిర్యాదు చేసిన లేఖలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో అవినీతినికి పాల్పడిన అధికారుల్లో ఆందోళన కనిపిస్తోంది. ఛైర్‌పర్సన్ ఏకంగా ఇలా ఫిర్యాదు చేసిన లేఖలు సామాజిక మాధ్యమాల్లో బహిర్గతం కావడంతో ఈ అవినీతిలో ఎవరెవరి బండారం బయట పడుతుందో అన్న గుబులు అధికారులు ఉంది. 2020 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు చెక్కుల రూపంలో చెల్లించిన నిధులపై కలెక్టర్, ఎసిబి అధికారులు సమగ్ర విచారణ జరిపితే పురపాలక సంఘంలో పెద్ద అవినీతిని బయట పడే అవకాశం ఉందనే భావన మున్సిపాల్టీలోని కొందరు అధికారుల నుంచి వ్యక్తం అవుతోంది.

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం



హిందూపురం పురపాలక సంఘంలో నిబంధలు అతిక్రమించి గతంలో పని చేసిన కమిషనర్, ప్రస్తుత అకౌంటెంట్‌లు నిధులను దుర్వినియోగం చేశారు. కమీషన్లను తీసుకుని చెక్కుల రూపంలో మున్సిపల్ నిధులను దారి మళ్లించారు. జిరాక్సుల పేరుతో లక్షలు ఖర్చు చేశారు. ప్రతి సంవత్సరం జరిగే గణేశ నిమజ్జనం కోసం గతంలో ఎప్పుడూ లేని విధంగా గత సంవత్సరం రూ.8లక్షలు ఖర్చు చేశారు. ఇలా చెక్కుల ఇచ్చిన ప్రతి పనిలోనూ అవినీతి ఉంది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎసిబి అధికారులతో పాటు మున్సిపల్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. దీనిపై వెంటనే విచారణ చేపట్టకపోతే ఎసిబి కోర్టును ఆశ్రయిస్తాం. తాను పదివిలో ఉన్నంత వరకు మున్సిపల్ నిధులు ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండ చూస్తాను.

ఇంద్రజ, మున్సిపల్ ఛైర్‌పర్సన్

చెరువుల మరమ్మతులు చేపట్టండి : మంత్రి


చెరువును పరిశీలిస్తున్న మంత్రి సవిత, అధికారులు

ప్రజాశక్తి-రొద్దం

చెరువు మరువల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రి గురువారం మండలంలోని కొగిర, పెద్దకోడిపల్లి చెరువు మరువలను పరిశీలించి దెబ్బ తిన్న మరువల మరమ్మతుల ను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. మంత్రి వెంట ఇరిగేషన్ అధికారులు, టిడిపి నాయకులు నరసింహులు, చిన్నప్పయ్య, నరహరి, మాధవనాయుడు, టైలర్ ఆంజనేయలు, నరసింహులు, అశ్వర్థనారాయణ, మంజు ఉన్నారు.


ఎన్నికల హామీలు అమలు చేయాలి : వ్యకాసం వినతి

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కోగిర గ్రామంలో 2023లో వర్షభావ పరిస్థితులు, గత డిసెంబర్‌లో తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంటల బీమా, పరిహారం తక్షణమే రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిప్పన్న, డ్రైవర్ మారుతి పాల్గొన్నారు.

నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి సవిత

సోమందేపల్లి : మండలంలోని చల్లాపల్లి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మంత్రి సవిత సందర్శించారు. తొలి ఏకాదశి సందర్భంగా మంత్రి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి వెంట టిడిపి మండల కన్వీనర్ సిద్దలింగప్ప, నాయకులు వెంకటరమణ, భానుకీర్తి, చల్లాపల్లి రామకృష్ణ, సంజీవరెడ్డి, శరత్‌రెడ్డి, సర్పంచి నరసింహులు, సురేష్ ఉన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే


పాముకాటుకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని, అందుకు ప్రజాప్రతి నిధులు, అధికారులు కూడా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కోరారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కవిత అధ్యక్ష తన ఎంపీడీవో ఆరాధ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని కోరారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. విద్యాశాఖలో జరిగిన అవినీతిపై త్వరలోనే ఎంఇఒలతో సమగ్ర విచారణ చేస్తామన్నారు. పంచాయతీరాజ్ విభాగంలో 10వేల బస్తాల సిమెంటు చోరీకి గురైందని దీనిపై సమగ్ర విచారణ చేపడతామన్నారు. వెలుగు పథకంలో ఇష్టారాజ్యంగా నిధులు ఖర్చు చేశారని సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమా వేశంలో ప్రతి అధికారి పూర్తి సమాచారంతో హాజరు కావాలని వివరించారు. ఏవో తిమ్మప్ప వ్యవసాయ శాఖ ప్రగతి, ఇబ్బందులను వివరించారు.

ప్రభుత్వాసుపత్రి తనిఖీ

ఎమ్మెల్యే రాజు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్లు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేసమయంలో పాముకాటుకు గురైన వ్యక్తి ఆసుపత్రికి రాగా వైద్యులు సమయానికి చికిత్స అందించక పోవడంతో మృతి చెందినట్లు తెలుసుకుని వైద్యులపై వెంటనే కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వైద్యులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గౌరవేతనం పెంచాలని కౌన్సిలర్ల వినతి

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ కౌన్సిలర్లు నగర పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడే ప్రతినిధులకు కనీస గౌరవ వేతనం పెంచాలని కోరారు. ప్రస్తుతం నెలకు రూ. 2,500 వస్తోందని దీంతో కుటుంబ పోషణ ఎలా చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.


వక్కతోట రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారి చిన్న రెడ్డయ్య

వక్క పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అమరాపురం

మండలంలోని వక్క రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారి చిన్న రెడ్డయ్య సూచించారు. ఆయన గురువారం మండలంలోని హలుకూరు, అమరాపురం, తమ్మడేపల్లి గ్రామాల్లో పర్యటించారు. వక్కతోటల రైతులు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. వక్కలో రసం పీల్చు పురుగుల బెడద, ఆకు మచ్చ తెగులు, పెంకు పురుగు నివారణ చర్యలను వివరించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగనాథ్, రైతులు ఉన్నారు.

ఉన్నతాధికారులను కలిసిన ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : జిల్లా ఎస్పీ వి.రత్న గురువారం జిల్లాలోని పలువురు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. తొలుత శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద చేశారు. అనంతరం అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ సియోషిని అనంతపురం రేంజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం అనంతపురం జిల్లా జడ్జి శ్రీనివాసన్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు. వీరితో జిల్లా పరిస్థితులపై ఆమె చర్చించినట్లు తెలిసింది.

పకడ్బందీగా కుల ధ్రువీకరణ పత్రాల సర్వే : ఆర్డీవో

ఓబుళదేవర చెరువు : పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో రెవిన్యూ శాఖ చేస్తున్న సుమోటో ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాల కోసం పగడ్బందీగా సర్వే చేస్తున్నట్లు ఆర్డీవో భాగ్యరేఖ పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ మండలాల్లో, గ్రామాల్లో నివాసముంటున్న అన్ని కులాలకు చెందిన లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ సర్వే నిర్వహించి పర్మినెంట్ కుల ధ్రువీకరణ పత్రాలను త్వరలోనే అందజేస్తామన్నారు. ఈ కుల ధ్రువీకరణ పత్రాలు యజమాని పేరిట వస్తాయని ఇవి జీవితాంతం వారి వంశపారంపరంగా ఉపయోగం ఉంటాయన్నారు. అలాగే ప్రస్తుతం గ్రీన్‌ఫీల్డ్ హైవే, 716 నేషనల్ హైవేకు సంబంధించిన రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. రైతులకు సంబంధించిన భూముల్లో వేస్తున్న రోడ్డు నిర్మాణాలకు 80 శాతానికి పైగా రైతులకు పరిహారాన్ని అందజేశామన్నారు. ఇంకా 20 శాతం రైతులకు వివిధ కారణాలవల్ల ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వయం సహాయకబృందాలతో రేషన్ షాపులు నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల నుంచి కొత్త డీలర్లు అందుబాటులోకి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిటి జాకీర్, తహశీల్దార్ ఖాజాబీ, వీఆర్వోలు నరసింహులు, గంగాధర్, ఆంజనేయులు, రమణ, శ్రీలత, లోకేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భూతప్ప ఉత్సవం

మడకశిర రూరల్ : మండలంలోని భక్తరహళ్లి, జిల్లెడగుంట ఆలయాల్లో వెలసిన వ్యాసరాయలు కాలం నాటి శ్రీలక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి జాతర, ఏకాదశి సందర్భంగా బుధ, గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద భూతప్ప ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో అనంతపురం, హిందూపురం, కర్నాటకలోని తుమకూరు, బెంగళూరు, తమిళనాడు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎంపీ విజయసాయిరెడ్డిపై ఫిర్యాదు

అమరాపురం : మీడియా సమావేశంలో జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కోరారు. ఎంపీ విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలను ఖండించడంతో పాటు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మోటార్ వాహన చట్టంపై అవగాహన

పెనుకొండ : హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని మండల న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ పేర్కొన్నారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం మోటార్ వాహనాల చట్టంపై అవగాహన సదస్సు, వన్ కే వాక్ నిర్వహించారు. స్థానిక కోర్టు ఆవరణం నుంచి ప్రారంభమైన వన్ కే వాక్ తెలుగు తల్లి విగ్రహం వరకూ కొనసాగింది. మోటారు వాహన చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, రిటైర్ న్యాయవాదులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



మోటార్ వాహన చట్టంపై ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది

రైతులను ఆదుకోవాలి : ఎపి రైతుసంఘం



కదిరిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



హిందూపురంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడిసాయం వెంటనే అందజేయాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు కదిరి పట్టణం మూర్తిపల్లి కి చెందిన రైతులు అగ్రికల్చర్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం బడా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 32 మండలాల్లో 1,85,500 హెక్టార్లలో ఎలాంటి విత్తనాలు విత్త లేదనానరు. 98,500 హెక్టార్లలో పంటలు సాగుచేయగా కరువు కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడి రాక రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2023 పంటల బీమా పరిహారం తక్షణమే రైతులు, కౌలు రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధిహామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై హిందూపురం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉప తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసి, సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచపల్లి సిద్ధారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జడ్పీ శ్రీనివాసులు, నాయకులు జయరామిరెడ్డి, శివశంకర్ సిఐటియు పట్టణ నాయకులు వీఆర్ రాము, అత్తర్, బాబా, రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, రైతులు గోపాల్ ,నారాయణ, అనిల్ ఉమర్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండలం వ్యాప్తంగా ఉన్న సచివాలయాల్లో వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పంట నష్ట పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20 వేలు రూపాయలు పెట్టుబడి సాయం అందివ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు, పనిముట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు వెంకటేష్, రామచంద్ర, మంజునాథ్, నరసింహ, చంద్ర , నరసింహ నాగరాజు, వెంకటేష్, గోపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

నంబుల పూలకుంట : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం అందించాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి ఏవో లోకేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు నాగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి నాగరాజు రైతులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : కౌలు రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గ్రామ సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజారెడ్డి, ఫక్రుద్దీన్, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి : కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ నరసింహకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, భూ నిర్వాసిత హక్కుల పోరాట సమితి నాయకులు గణేష్, లక్ష్మణరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ పరిశీలన

ముదిగుబ్బ : మండల పరిధిలోని ఉప్పలపాడు ఇసుక స్టాక్ పాయింట్ ను ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి గురువారం పరిశీలించారు, ఇసుక రవాణా విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప్పలపాడు సచివాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయంలో అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఎల్ సి కె పురం పురపాలక ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ అనే కార్యక్రమంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని డిఇఒ మీనాక్షి గురువారం ప్రారంభించారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ ఈ టీచ్ టూల్ అనే శిక్షణా కార్యక్రమం గురువారం నుంచి 27వ తేదీ వరకు 9 రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యాశాఖ ఆదేశాల మేరకు తరగతి గదిలో అబ్జర్వేషన్ అనే కార్యక్రమం ద్వారా వారికి కేటాయించిన పాఠశాలల్లో క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేసి రిపోర్టును విద్యాశాఖకు పంపాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాలకు చెందిన పాఠశాలల ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ రాంప్రసాద్, సుమన,సుధాకర్, జగదీష్, నాగభూషణం, వెంకటరాముడు, వెంకటరమణ, వెంకటాచలం, కార్యక్రమ నిర్వహణ అధికారి అబ్దుల్ మాలిక్, ఎంఇఒలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

గాండ్లపెంట : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేసినట్లు ఇన్‌ఛార్జి హెచ్ఎం సిద్ధారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 460 మంది విద్యార్థులు మూడు జతలు దుస్తులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్ అలీ, చిన్నప్పయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE: ANANTHAPURAMU

TOP NO:2/2024

Between:
Midde Bandonatham Snehalatha **...Petitioner**
V/S
Vannam Pavan Kumar **...Respondant**

Notice to Respondent

To:
Vannam Pavan Kumar S/o Vannam Venkatesu, Major, Hindu, R/at Muddireddy Palli, Hindupur, Sri Sathya Sai Dist.

పై దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 26/07/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 26/07/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ తరుపు లాయరు కానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ:26/07/2024

D.NARAYANA SWAMY,
Advocate, Ananthapuramu.
Cell:9700826809

In the Court of The VII th Addl. District Judge Cum Judge Family Court :Ananhapuramu

E.A.38/2023 in E.A.35/2022 in E.P.619/2018 in O.S.39/2011

Between:
S.Ramakrishna Reddy **...Petitioner/D.Hr**
And
Pasala Gangulamma @ Gangadevi and Others **...Respondants/J.Drs 1 to 7**
Proposed Respondants 8 and 9

Notice To J.Dr No:9

J.Dr No:9: A.Jayamma W/o Late A.Gangireddy, Basireddypalli Village, Vankarakunta Post, Nallamada Mandal, Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో 9వ J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 22/07/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.SURESH KUMAR,Advocate
Ananthapuramu, Cell:9440204098

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ అల్తాఫ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్న మండల వ్యవసాయ అధికారులు బృందాలుగా ఏర్పడి పలు పర్టిలైజర్ దుకాణాలపై గురువారం దాడులు నిర్వహించారు. ఫర్టిలైజర్ దుకాణాల్లో జరుగుతున్న అవినీతిపై యథేచ్ఛగా నకిలీలలు అనే శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో రెండు రోజుల క్రితం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్న మండల వ్యవసాయ అధికారులతో కలిసి పట్టణంలో ఉన్న పురుగుల మందులు, ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రైతు మిత్ర సీడ్స్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సాయి సీడ్స్, నందిని సీడ్స్ దుకాణాల్లో రికార్డుల నిర్వహణలో తేడా ఉండడంతో రూ 70,230ల విలువ చేసే 4.5 క్వింటాళ్ల విత్తనాలు, రూ 25,158 విలువచేసే పురుగుల మందులకు సంబంధించి స్టాక్స్ నిలుపుదల చేయాలని నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణదారులు వారు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, మందులకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ దాడుల్లో మండల వ్యవసాయ శాఖ అధికారులు సురేంద్ర నాయక్, వంశీకృష్ణ, శ్రీలత, విజయ భారతి, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

నేరాలు ఘోరాలు

పాముకాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అమరాపురం

అమరాపురంలోని కోటవీధిలో నివాసం ఉంటున్న ముడివాళప్ప(57) గురువారం పాము కాటుకు గురై మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. ముడివాళప్ప తన ఇంటి ముందు ఉన్న గడ్డివామి నుంచి పశువులకు మేత వేయడానికి వెళ్లగా పాముకాటు వేసింది. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు 108 ద్వారా మడకశిర ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే సకాలంలో వైద్యం అందక మృతి చెందినట్లు వాపోయారు. విషయం తెలుసుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆసుపత్రిని సందర్శించి సకాలంలో వైద్య సేవలు అందకపోవడం వల్లే ముడివాళప్ప మృతి చెందినట్లు తెలుసుకుని, వైద్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించారు. అలాగే ముడివాళప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు.

క్యాన్సర్ బాధితుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-లేపాక్షి

హిందూపురం పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన అజాజ్ అహ్మద్(40) బుధవారం రాత్రి 10 గంటల సమయంలో మండలంలోని చోళసముద్రం గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. అలాగే అతడి తండ్రి మెహబూబ్‌బాషాను విచారించగా మృతుడు ఏడాదిగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని, జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఉండవచ్చు అని తెలిపాడన్నారు. అతడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆశాలకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని కొక్కంటి పీహెచ్సీలో గురువారం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ఆశాలు తమ సమస్యలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోకేశ్వర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఎల్సిడిసి వ్యాధి నిర్ధారణ కొరకు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయిస్తోందన్నారు. ఈ సర్వే చేసినందుకుగాను ప్రభుత్వం ఇచ్చే నగదును ఇంతవరకు చెల్లించడం లేదని అన్నారు. ప్రస్తుతం సర్వే చేయాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చాయని, బకాయిలు చెల్లించేంతవరకు సర్వేలో పాల్గొనేది లేదని వారు తెలిపారు. అంతేగాక బకాయిలు మొత్తం ఆశా కార్యకర్తల బ్యాంకు ఖాతాలకే జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళావతి, ఇందిరమ్మ, రమణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్‌లో జాతీయస్థాయికి ఎదగాలి

ధర్మవరం టౌన్ : బాస్కెట్‌బాల్ శిక్షణ పొంది జాతీయ స్థాయికి ఎదగాలని ధర్మాంభ బాస్కెట్‌బాల్ ఆసోషియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపిజయచంద్రారెడ్డి క్రీడాకారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో బాస్కెట్ బాల్ కోర్టులో గురువారం ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ నెలాఖరి వరకు ఉంటుందన్నారు. బాస్కెట్‌బాల్ శిక్షణను స్పెయిన్ దేశానికి చెందిన కోచ్‌లు మౌర్, ఒరియోల్, నటాలియా, పోల్ శిక్షణ ఇస్తారని ఆర్గనైజింగ్ సెక్రటరీ వాయల్పాడు హిదయ్‌తుల్లా తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు ఉపయోగించుకుని భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం స్పెయిన్‌బృందం క్రీడాకారులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్‌ను అసోషియేషన్ సభ్యుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోషియేషన్ కోచ్ సంజయ్, ఆత్మీయ ట్రస్టు సభ్యులు జస్వంత్, హరిజిత్, ప్రణవ్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలోని వడ్డిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టిడిపి మండల మైనార్టీ నాయకులు రియాజ్ బాషా, సలీమా దంపతులు ఎంఇఒ రమణప్ప విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ నాయకుడు రియాజ్‌బాషా మాట్లాడుతూసామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో టిడిపి కార్యకర్తలు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, వెంకటనాయుడు, రామాంజనేయులు, అల్లిపీరా, లావణ్య పాల్గొన్నారు.

వీధిదీపాలు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - నల్లమాడ

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుంచి హై స్కూల్ కి వెళ్లే దారిలో వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. నాలుగు నెలల నుంచి ఈ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. సమస్యను సర్పంచికి విన్నవించినా పట్టించుకోలేదని విమర్శించారు. రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

షాపింగ్ మాల్ మూసివేయాలంటూ ధర్నా

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలో గత ఏడాది ఏర్పాటుచేసిన షాపింగ్ మాల్ మూసివేయాలంటూ వస్త్రవ్యాపారులు, రెడీమేడ్ టెక్స్‌టైల్స్ వ్యాపారులు గురువారం మహార్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నేసేపేటలోని పుట్లమ్మ ఆలయం నుంచి ప్రారంభమై తేరుబజారు, అంజుమన్, ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలేజ్ సర్కిల్మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపానికి రాగానే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వ్యాపారస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పట్టుచీరల తయారీ సంఘం అధ్యక్షుడు గిర్రాజురవి మాట్లాడుతూ షాపింగ్‌మాల్ ఏర్పాటుచేయడం వల్ల వస్త్ర, రెడీమెడ్, టెక్స్‌టైల్స్ దుకాణాలలో వ్యాపారాలు జరగక చివరికి అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. షాపింగ్ మాల్‌లో నాణ్యత లేని దుకాణాలను కేజీ లెక్కన అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. షాపింగ్ మాల్ ఆక్రమ కట్టడంలో నిర్వహిస్తున్నారని ఈ మాల్‌ను మూసివేయించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో తహశీల్దార్ రమేశ్ ధర్నా చేస్తున్న వ్యాపారులతో మాట్లాడారు. వస్త్ర వ్యాపారస్తులు తమ సమస్యలపై తహశీల్దారు వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన తహశీల్దార్ విషయాన్ని మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో వ్యాపారస్తులు గుండాపుల్లయ్య, శేషాద్రిరెడ్డి, కోటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన న్యాయవాదుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి - కదిరి అర్బన్

న్యాయవాదుల చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 3 వ రోజుకు చేరుకున్నాయి. న్యాయవాది పై జరిగిన దాడిని ఖండిస్తూ న్యాయవాదుల నిరసన దీక్ష చేస్తున్నారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు

ముగిసిన మొహర్రం ఉత్సవాలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలో మొహరం ఉత్సవాలు గురువారం ముగిశాయి. హిందూ, ముస్లింలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టూటౌన్ సిఐ అశోక్‌కుమార్, ఎఎస్ఐ డోణాసింగ్ సిబ్బందితో ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహం విద్యార్థులకు వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యశాల వైద్యులు మునిచంద్రిక హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి విచారించారు. అవసరమైన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, హాస్టల్ అధికారి కుర్షద్ అలీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ నగర పంచాయితీ, శ్రీ సత్యసాయి జిల్లా
“ఇ” ప్రొక్యూర్ మెంట్ నోటీసు

Tender Notice No.69,87,88,89/PKD/General Fund-2024-2025/E1, (Short Tender 1st Call), Dated:18.07.2024

	పని పేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తం
	General Funds (2024-2025)	04 నెం.	రూ.13,69, లక్షలు
1	ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభం తేది:	19-07-2024	
	ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది:	26-07-2024	
	బిడ్ చివరి తేది:	26-07-2024	

Tender Notice No.90,91,92,93/PKD/General Fund-2024-2025/E1, (1st Call), Dated:18.07.2024

	పని పేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తం
	General Funds (2024-2025)	04 నెం.	రూ.16,98, లక్షలు
2	ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభం తేది:	19-07-2024	
	ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది:	05-08-2024	
	బిడ్ చివరి తేది:	05-08-2024	

తదుపరి వివరములకు https:/tender.apeprocurment.gov.in “ఇ” ప్రొక్యూర్ మెంట్ ప్లేస్ లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా:-కమీషనర్, పెనుకొండ నగర పంచాయితీ, ఫోన్ నెం.9100253206.

Invitation for Expression of Interest (E0I) for Consultancy Services
Roc.No.755/2023/E1 ated:18-07-2024

The Commissioner, Penukonda Nagar Panchayat invites Expression of Interested (EOI) from reputed firms/organizations to carry out Preparation of Detailed Project Report (DPR) for the following:

1.Providing Water Facility from base camp to Hill Rock (proposed Iskcon temple) with a capacity of 3.60 lakh Its per day.

Interested firms may apply with following details:

I. Company Profile, 2. Turn over, 3. Similar nature of assignments completed on hand with description No: and amount during past years, 4. Key Professionals available in the areas of the assignment, 5.Equipment/instruments and software available. Last Date of receipt of EOIs in the 0/o Commissioner, Penukonda Nagar Panchayat is on or before 5:00 PM on 22-07-2024.

For further details, contact Commissioner, Penukonda Nagar Panchayat, Cell no. 9849900679 and Municipal Asst. Engineer, Cell no. 9100253206.

సం/-యస్.వంశీకృష్ణ భార్గవ
కమీషనర్,
పెనుకొండ నగర పంచాయితీ

ఎంబిబిఎస్ ఫీజులపై మాటమార్చడం తగదు

ప్రజాశక్తి-హిందూపురం

గత ఏడాది ప్రారంభమైన మెడికల్ కళాశాలలో పాత ఫీజులు అమలు చేసే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, గత ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 5 కళాశాలలకు గత విద్యా సంవత్సరం ఎన్ఎంసి అనుమతులు ఇచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా మూడు భాగాలుగా ఫీజును నిర్ణయించిందని తెలిపారు. ఈ విధానంపైన అనేక విమర్శలు వచ్చినా, విద్యార్థులు పలు రూపాల్లో విన్నవించినా గత ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి పెడచెవిన పెట్టిందన్నారు. యువగళం యాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలుగదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవోను రద్దు చేసే భాద్యత తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఇన్ని ప్రగల్బాలు పలికిన నాయకులు తీరా అధికారంలోకి వచ్చాక గత ఫీజుల పద్ధతినే యధావిధిగా కొనసాగిస్తామంటూ హైకోర్టులో స్పష్టం చేయడం అంటే విద్యార్థులను మోసగించడమే అని అన్నారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా 107, 108 జీవోలను రద్దు చేయాలని, ప్రతిభ గల పేద విద్యార్థులకు కొత్త వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, హుసేన్, ఆఫ్రిద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

మండల స్థాయిలోని గోడౌన్ల ద్వారా చౌక దుకాణాలకు నిత్యావసర సరుకులు ఈనెల 30లోగా కచ్చితంగా చేరాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో పౌర సరఫరా అధికారులతో సమావేశం నిర్వహించి నిత్యవసర సరుకుల పంపిణీ కి సంబంధించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. పౌరసరఫరాకు సంబంధించి లోటుపాట్లు లేకుండా బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అన్ని మండల గోదాముల్లో సరుకుల నాణ్యత పాటించాలని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాక్ పాయింట్ వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ నెలలో కూడా బియ్యానికి బదులుగా కార్డు దారులందరికీ1 కేజీ చొప్పున నాణ్యమైన జొన్నలు పంపిణీ జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా మండల కేంద్రంలో కందిపప్పు, రెండు రకాల బియ్యమును సబ్సిడీ ధరలతో అమ్మకాలు జరగనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణ రెడ్డి, పౌరసరఫరాల మేనేజర్ అశ్వర్థ నారాయణ నాయక్, సిఎస్‌డిటిలు, ఇన్‌ఛార్జి ఎంఎల్ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల భూ కబ్జాలను వెలికి తీస్తాం

ప్రజాశక్తి - కదిరి టౌన్

గత ప్రభుత్వ హయాంలో వైసిపి నాయకులు చేసిన భూకబ్జాలకు వెలికి తీస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. గురువారం కదిరి పట్టణంలోని రోడ్లు భవనాలు అతిథి గహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను అక్రమించి 36వేల కోట్లు దోచేశారని ఆరోపించారు. కదిరి నియోజవర్గంలో వైసిపి నాయకులు ఐదేళ్లు విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడ్డారని సిట్టింగ్ జడ్జితో విచారణ చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరుతామని చెప్పారు. జగనన్న కాలనీలో పట్టాల పేరుతో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వైసీపీ నాయకులు చేసిన భూ కబ్జాలను వెలికి తీస్తామని అన్నారు. నియోజవర్గంలో భూ కబ్జాలకు హద్దులు లేవని ఐదేళ్లపాటు విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారని మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తే సహించేదే లేదని అన్నారు. s అధికారం అడ్డుపెట్టుకొని తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదరికం లేని సమాజమే తమ లక్ష్యం అని తెలిపారు.

జీవో 117ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

టిడిపి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దుచేసి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కలపాలని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు అన్నం సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని ఈ సంవత్సరం నుండే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో 75 రోజులు కన్నా తక్కువ ఉన్న ఉన్నత పాఠశాలలో తొలగించిన ప్రధానోపాధ్యాయ, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు తిరిగి పునరుద్ధరించాలని కోరారు. బోధనకు ఆటంకంగా ఉన్న బోధనేతర పనులను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

తమ డిమాండ్ల సాధనలో భాగంగా న్యాయవాదులు మూడు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్టు బార్ అసోషియేషన్ అధ్యక్షులు క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక కోర్టు ఆవరణంలోని బార్అసోషియేషన్ చాంబర్లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదుల సర్టిపికెట్ ఆప్ ప్రాక్టీస్(సీఓపీ) మంజూరు కోసం రూపొందించిన నిబంధనలను సరికాదన్నారు. సీఓపీ నిబంధనలను 2024లో బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలు న్యాయవాదులకు ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. రెన్యూవల్ చేసుకోవడానికి దరఖాస్తు రుసుం రూ.500 పెంచడం సరికాదన్నారు. ఈ సమావేశంలో బార్ అసోషియేషన్ కార్యదర్శి గోపీక్రిష్ణ, కోశాధికారి అబ్దుల్సాబ్, ఉపాధ్యక్షులు కరీం, న్యాయవాదులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బార్ అసోషియేషన్ అధ్యక్షులు క్రిష్ణమూర్తి

అంతర్జాతీయ క్రీడాపోటీల్లో యశోద విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఈ నెల 8వ తేదీనుంచి 12వతేదీ వరకు నేపాల్లో జరిగిన అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీల్లో సత్తా చాటినట్టు పాఠశాల డైరెక్టర్ పథ్వీరాజ్ తెలిపారు. పాఠశాలలో 10వతరగతి చదువుతున్న తమ్మయిచరణ్, యశ్వంత్ కుమార్, అంతర్జాతీయ టార్గెట్బాల్ పోటీల్లో పాల్గొని ఇండియా టీమ్కు ప్రాతినిధ్యం వహిం చి రెండవ స్థానాన్ని కేవలం చేసుకున్నారన్నారు. ఈ విద్యార్థులనుపాఠశాల డైరెక్టర్ పథ్వీరాజ్ తో పాటు ప్రిన్సిపల్ అనూప్,వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ లుగురువారం ఘనంగా సత్కరించి అభినందించారు.



అంతర్జాతీయ క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరచిన 'యశోద' విద్యార్థులు

పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలోని పారిశుద్ధ కార్మికులకు పనికి తగ్గ ఫలితం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఒకటవ సచివాలయం పంచాయతీ సెక్రెటరీకి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న మాట్లాడుతూ మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు 600 రూపాయల నుండి ఇప్పుడు ఇస్తున్న 6వేల రూపాయల వేతనం వరకు పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల పట్ల అశ్రద్ధ చూపితే పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆటో పెద్దన్న, సిపిఎం నాయకులు వెంకటేష్, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి ఆదర్శ పాఠశాల సమస్యలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఆ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు ఆయన గురువారం పెనుగొండలోని మంత్రి కార్యాలయానికి వెళ్లి పాఠశాల సమస్యలు విన్నవించారు. పాఠశాలలో భవనం నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. 600 మంది విద్యార్థులకు త్రాగడానికి నీటి సదుపాయం లేదన్నారు. పాఠశాల ముందు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. హాస్టల్ విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధాన చార్యులు హమారా రమేష్ బాబు, చెర్లోపల్లి ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యులు పూజారీ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు చిత్తూరు జిల్లాకు చెందిన ఎండిహెచ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహాలు అందజేశారు. ట్రస్టు వారు నిర్వహించిన విజయం నాదే కార్యక్రమంలో భాగంగా2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులను సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండిహెచ్. పవన్ కళ్యాణ్, పాఠశాల హెచ్ఎం ఫక్రుబీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ రోహిత్ కుమార్, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రదాయాలను కాపాడుదాం

ప్రజాశక్తి - కొత్తచెరువు

ప్రాచీన సాంప్రదాయాలను గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ప్రజలు కాపాడుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా కొత్తచెరువులో ఆనవాయితీగా వస్తున్న ఎద్దుల బండ్ల పరుగు పందెం పోటీలను తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన వారికి పల్లె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రాజా రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, నాయకులు ఎస్ వంశీ కిషోర్, కిరణ్, రాహుల్, చికెన్ సెంటర్ వెంకటేష్, అభి, మిత్ర, వేణు, భాస్కర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల వైసిపి పాలనలో సహజ వనరుల దోపిడీ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అక్రమాలు దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు కూటమి ప్రభుత్వం శ్వేత పత్రాలను విడుదల చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శ్వేత పత్రాలను చూస్తుంటే రాష్ట్రాన్ని వైసిపి నాయకులు ఎంతగా దోచుకున్నారో అన్నది తెలిసి ఆశ్చర్యమేస్తుందన్నారు. పేదల భూములను లాక్కోవాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవోను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశామన్నారు. వైసీపీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు ఏళ్లకు ఏళ్లు తక్కువ ధరలకే లీజు తీసుకున్నారని, కొండలను గుట్టలను సైతం వైసిపి నాయకులు వీడలేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదల్లేదని అన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దామని జనసేన పార్టీరాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధు సూదన్రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని చిలకం తన సభ్యత్వంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా చిలకం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రియాశీలక సభ్యులుగా భాగస్వాములు కావాలన్నారు. ఈ సభ్యత్వం చేయించుకోవడం వల్ల రూ.5లక్షలు ప్రమాద జీవిత బీమా సౌకర్యం, ప్రమాదబీమా రూ.50వేలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బెస్తశ్రీనివాసులు, అడ్డగిరి శ్యాంకుమార్, వెంకటరెడ్డి, బాలక్రిష్ణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.


క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్న చిలకం

కేంద్ర మంత్రులను కలిసిన రాష్ట్ర మంత్రి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ వైద్యఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ రాష్ట్రాభివృద్ధి కోసం గురువారం కేంద్ర మంత్రులను కలిశారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, ఆటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలను కలిశారు. తన ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించి త్వరలో అమరావతికి వచ్చి అన్ని అంశాలపై చర్చిస్తామని మంత్రి గిరిరాజ్ సింగ్ హామీ ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రులతోపాటు పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రదాన కార్యదర్శితో పాటు పలువురు పార్టీ పెద్దలతో బేటీ అయినట్టు మంత్రి సత్యకుమార్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.


కేంద్ర మంత్రిలో రాష్ట్ర మంత్రి

కార్యాలయ నిర్వహణపై చైర్‌పర్సన్ ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘ కార్యాలయ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి పై మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె గురువారం కార్యాలయాన్నితనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు విభాగాలను, కార్యాలయ సిబ్బంది ఉండే హాల్ పరిశీలన చేసి కార్యాలయాన్ని శుభ్రం చేయని అధికారులు, పట్టణాన్ని పరిశుభ్రంగా ఎలా ఉంచుతారని ప్రశ్నించారు. అకౌంట్స్ విభాగానికి ప్రత్యేక గది ఎందుకు ఏర్పాటు చేశారని, కౌన్సిల్ ఆమోదం తెలిపి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని ఫర్నిచర్ కొనుగోలుకు వెచ్చించామని, సిబ్బంది కేటాయించిన సీట్లలో ఎందుకు ఉండలేరని కమిషనర్‌తో అన్నారు. వెంటనే అకౌంట్స్ విభాగానికి వేసిన సీట్లను తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన సీట్లలో ఉండకపోతే శాఖపరమైన చర్యలు తీసుకునే విధంగా మున్సిపల్ ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు నియమాలను విధిగా పాటించాలి


హిందూపురంలో ర్యాలీ

ప్రజాశక్తి-హిందూపురం

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి సూచించారు. మోటారు వాహనాల చట్టంపై అవగాహన కల్పించడంలో భాగంగా వారు గురువారం ఒక కిలోమీటర్ వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్సులను పొందాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం సాగించాలన్నారు. రోడ్డు నిబంధనలను పాటించి ప్రమాద రహిత సమాజ స్థాపన కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కోర్టుల సిబ్బంది, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణంలో మోటారు వాహన చట్టాలపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జీ గీతావాణి, ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి మోటారు వాహన చట్టం మాసోత్సవాల సందర్భంగా కోర్టు నుంచి న్యాయవాదులు, పోలీసులతో కలసి ర్యాలీ నిర్వహించారు.

పుట్టపర్తి రూరల్ : వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ద్వారా అది రక్షణ కవచంలా దోహదపడుతుందని జూనియర్ సివిల్ జడ్జి కె .రాకేష్ అన్నారు. గురువారం పుట్టపర్తి లో మండల న్యాయ సేవాధికార సమితి ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగపు విలువను తెలియజెపుతూ ర్యాలీ నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి నేతృత్వం లో చేపట్టిన ర్యాలీలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం మూలంగా ప్రమాదబారినపడి అనేకమంది మృత్యువాత పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేసారు. ప్రధానంగా అతివేగం, రోడ్డు సూచికలపట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రయాణం సాగిస్తున్న తీరుతో మరణాల సంఖ్య రోజు రోజుకు అధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్రప్రసాద్ రెడ్డి, నిడిమామిడి శ్రీనివాస్, లెక్కల యదుభూషన్, లక్ష్మీనారాయణ ప్రసాద్, ఇందిరా, నాగేంద్ర, చల్లా శేఖర్, జానకం పల్లి శ్రీనివాసులు, మౌనిక, కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, సివిల్ క్లర్క్ మంజునాథ్, ఎంఎల్ఒ లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.